# బాబాయి

## గొల్లపూడి మారుతీరావు

బిలాస్‌పూర్ బదిలీ అనగానే ఒకే నిర్ణయానికి వచ్చాను. ఉద్యోగానికి రాజీనామా చేద్దామని మిత్రులందరికీ ఉత్తరాలు రాసేశాను. తెలుగుదేశంలో ఎక్కడయినా చిన్న నౌఖరీ కుదిర్చిపెట్టమని. నా ఉద్దేశం ముందునుంచీ మా ఆవిడకు తెలుసు. వెళ్ళితీరాలని పట్టుబట్టి కూర్చుంది. లేకపోతే తను పుట్టింటికి పోతానని బెదిరించింది. పెళ్ళానికి విడాకు లివ్వడంకన్నా పాత ఉద్యోగం చేసుకోవడమే మంచిదనిపించి సిద్ధపడ్డాను – ఆఖరికి.

ఏదో కొత్త పదవి నాకు లభించినంత ఆనందంగా ప్రయాణానికి సిద్ధపడింది మా ఆవిడ. సామాన్లన్నీ తనే సర్దేసింది. రైల్లో ఆమె హడావిడి చూస్తే నేను కష్టపడినా పరౌక ప్రాణిని సంతోష పెట్టానని ఆనందించాను. బిలాస్‌పూర్ రైలు చేరేసరికి కుండపోతగా వర్షం. రుబ్బురోలు దగ్గర్నుంచి, టేబిలుఫాను వరకు అన్నీ చేత్తో పట్టుకుని వర్షంలో దిగాం. ఒక్కమొహం తెలిసినదిలేదు. భాషరాదు, ఊరు కొత్త, జీవితంలో తెలుగుదేశం వదిలి రావడం అదే మొదటిసారి, హోటల్ అని మాత్రం చెప్పి రిక్షా ఎక్కాం. ఆ వర్షంలో చీకటి రాత్రిలో వూరులోంచి వెళ్తూంటే జివ్వుమంటున్న కీచురాళ్ళ కప్పల బెకబెకల మధ్య మా ఆవిడ ఆనందం కాస్త సడలింది. హోటల్ గదిలో దోమలు మిగతా ఆనందాన్ని పీల్చేశాయి. అంతే– తెల్లవారుఝామున మూడు గంటలకి హోటలు మంచంమీద లేచి కూర్చుని భోరుమంది. కొత్త దేశం వచ్చిన చికాకుని దిగమింగి ఆమెను ఓదార్చడం నా వంతయింది.

అలా మా ప్రవాసం ప్రారంభమయింది. మర్నాటినుంచీ నేను ఇళ్ళవేటకి బయలుదేరాను– ఆఫీసులో ఒకటి రెండు తెలుగు ముఖాలు కనిపించాయి. వాకబు చెయ్యగా–ఓ చిన్న తెలుగుసంఘం వుందనీ, తెలుగు మనుషులు చాలామందే ఉన్నారని తెలిసింది. మరి పదిరోజులకి ఓ చిన్న యిల్లు అమిరింది–

మర్నాటినుంచీ, బొగ్గుల దుకాణం దగ్గర్నుంచి, పాలఖాతా, పనిమనిషి, వగైరా అన్నిటికీ వెదుకులాట ప్రారంభమయింది. తెల్లవారిలేస్తే ఆఫీసుకి పోవాలి. మా ఆఫీసులో తోటి గుమాస్తా తిరుమూర్తి పలకరించాడు.

"ఏం బ్రదర్ పూర్తిగా సెటిలయినట్లేనా?" అని కష్టాలన్నీ ఏకరువు పెట్టాను.

"అవ్వే! అవేం పెద్ద సమస్యలు కావు. మనవాళ్ళందరి కష్టాలూ తీర్చే ఓ మనిషి ఇక్కడున్నాడు. రేపు పొద్దున బాబాయిని ఇంటికి పంపిస్తాను. నువ్వేం గాభరా పడకు" అన్నాడు.

"మీ బాబాయా?" అన్నాను.

"అదా! అతను బంధువూకాదు సింగినాదం కాదు. ఈ ఊరంతటికీ వాడే బాబాయి. కరివేపాకులాంటివాడు" అన్నాడు–

ఏమయినా మా ఆవిడ కష్టాలు రేపట్నుంచీ తీరబోతున్నాయన్న శుభవార్త పట్టుకుని ఆనందంగా యిల్లు చేరాను – నడవలో కొయ్యస్తంభానికి చేరబడి మా ఆవిడ ఎవరితోనో మాట్లాడుతోంది ఎదురుగ్గా గంగాళం బోర్లించి దానిమీద తాపీగా కూర్చుని ఓ మనిషి కబుర్లు చెప్తూ నింపాదిగా కాఫీ చప్పరిస్తున్నాడు.

నన్ను చూడగానే, ఆనందంగానూ ఆవిడే పలకరించింది. "రండి – రండి – పొద్దున కిరసనాయిలు కోసం వీధిచివర దుకాణం దగ్గరికి వెళ్తే కమలమ్మగారు కనిపించారు. మన సంగతంతా చెప్తే సహాయం చెయ్యడానికి బాబాయిగారిని పంపారు." అంది ఆయన్ని చూపిస్తూ.

బాబాయి మనస్ఫూర్తిగా చిరునవ్వు నవ్వుతూ– "నమస్కారం బాబాయిగారూ! మీగురించి నాకేం చెప్పక్కరలేదు. మీపేరు ముకుందరావు. Doubling లో D2. కొత్తగా బదిలీఅయి వచ్చారు. అమ్మాయి సగం చెప్పింది. మిగతాసగం కాఫీ తీసేశాను. చూడమ్మాయి. యింట్లో తమలపాకులున్నాయా." అన్నాడు ఎంతో చొరవగా.

"అయ్యో లేవండి, "అంది మా ఆవిడ చిన్నబుచ్చుకుంటూ.

"మరేం ఫరవాలేదు. రేపు కపూర్ చంద్‌గాడికి చెప్తాను. రెండ్రోజులకోసారి పావలా కట్ట యింట్లో పారేస్తాడు. ముందు డబ్బివ్వకండి. నెలకోసారి ఇచ్చేటు మాట్లాడిపెడతాను. బాబాయిగారు నిలబడే ఉండిపోయారు. మొదట కాఫీ యియ్యి" అన్నాడు, నేనే ఆ ఇంటికి కొత్తగా వచ్చినట్టు.

బాబాయిని తేరిపార చూశాను. ముందు రెండు పళ్ళు ఊడిపోయాయి. కళ్ళద్దాలు, గారపట్టిన పళ్ళు, వయస్సు యాభై దాటదు జుత్తు బాగా నెరిసింది. డొక్కలోనికి పోయి చిన్న గూనిలాగ నడుం వంచి కూర్చున్నాడు- పిర్రలు పట్టేసిన పాంటు ఖద్దరుషర్టు పాంటులో దోపాడు- చే. లో- కోతి మార్కు పళ్ళపొడి అని చెరిగి పోయిన అక్షరాలున్న తెలుగు సంచీ – దాంట్లో బయటికి తొంగి చూస్తున్న ములక్కాడలు – యిదే అవతారం.

నేను గుక్క తిప్పుకునేలోగానే – "యింటికి అద్దెంత?" అన్నాడు వాసాలు లెక్కపెడుతూ.

"నూటయిరవై" అన్నాను.

"ఏమిటి? నూరు ఇరవై రూపాయలే – అయ్యో వీడిమొహం యీడ్చ – ఈ బిహారీ లాల్‌గాడికి యావ పెరిగి పోతోంది. అడ్వాన్సు యిచ్చారా?"

"రేపివ్వాలి."

"అయితే నే చెప్పేదాకా యివ్వకండి. రెంటు కంట్రోలు వాడికి అప్పగిస్తానని బెదరగొడతాను గాడిద కొడుకుని" అన్నాడు.

నేనింకా గుమ్మంలోకి కుర్చీ లాక్కొని కూర్చునే లోపునే లేచి వంటిల్లంతా పట్టి



బెప్పేశాను. "ఏమిటమ్మా? సామాన్లన్నీ గదినిండా యిలా పేర్చేసుకున్నావు? ఈ వూరివాళ్ళకి మనవేపులాగ యిమ్మగా గదులు కట్టుకోవడం తెలిసిచావదు! సబ్జీ బజారు దగ్గర సెకెండుహాండు అలమారలు అమ్ముతారు. సైకలుమీద రేపు సాయంకాలం ఇటు వచ్చినప్పుడు రెండు పడేసి పోతాను. ఇక్కడ పాలకే కాస్త ఇబ్బంది- కొన్ని సంపాదించాలి- బాబాయిని ఆఫీసులో కలుసుకొని ఆ సంగతంతా చూస్తాలే"- అన్నాడు.

మా ఆవిడలో మళ్ళీ విజయవాడలో ఉత్సాహం పుంజుకొచ్చింది. "దేవుడు లాగ మీరు కనిపించారు బాబాయిగారూ! నా కిప్పుడు ధైర్యంవచ్చింది. ఇక్కడెలా బతకడమా అని పదిరోజులయి గిలగిల లాడిపోతున్నాను."

"అమ్మో! నేనుండగామీ కెకొరతారాదు. కష్టంవస్తే, కాకిచేత కబురు పంపించండి. హిందీ రాకుల కయినా బాబాయి పేరు అర్థమయిపోతుంది." అని పిడుగు పడినట్టు నవ్వాడు.

ఏదో సినిమా చూస్తున్నట్టు అతన్ని నివ్వెరపాటుతో చూస్తూ కూర్చున్నాను. మరో అయిదు నిమిషాలకి వాకిట్లోకి వచ్చి నా సైకిలు చూశాడు. "ఏమిటి బాబాయి గారూ! హెర్క్యులస్ లాగుంది. సీటు చెడిపోయింది. మరి రెండు నెలలు లాగేస్తుందిలెండి. 48లో నెహ్రీవరుక చెపే- ఝూర్సుగూడా నుంచి మంచి సేటు

~~~~~~~~~~~~~~~~~~~~

ఒకసారి చమత్కారప్రియుడైన డాక్టర్ జాన్సన్, ఆయన అనుచరుడైన బాస్వెల్, గ్లాస్గో నగరంలోని మురికిపేటలలో, చీకటి పడిన తర్వాత నడుస్తున్నారు. బాస్వెల్ 'మీరేమైనా చూడగలుగుతున్నారా' అని ప్రశ్నించాడు. "ఆ! వాసన చూడగలుగుతున్నాను" అని జాన్సన్ టకీమని జవాబిచ్చాడు.

~~~~~~~~~~~~~~~~~~~~

లాక్కొచ్చేస్తాడు. రిపేరకి మాత్రం మిలాప్ హోటలు పక్కన హకీంసాయిబు కివ్వండి. నా పేరు చెప్తే కొత్త సైకిలు యిచ్చేయమన్నా యిచ్చేస్తాడు" అన్నాడు.

"మరి వస్తాను" అని సంచీ తీసుకు లేచి "ఇక్కడ యూకో బ్యాంక్‌లో త్రివిక్రమరావు అని మనవాడే తెనాలి. వాళ్ళ అమ్మకి ఉబ్బసం. మంచి యునాని ముందుందని చెప్పాను. ఎదురు చూస్తూ ఉంటాడు- వస్తాను. రేపు ఆఫీసులో కలుస్తాను. మీ వివరాలన్నీ కాగితంమీద రాసి ఉంచండి. డైరెక్టరేట్‌కి వెళ్ళి దాఖలు చేస్తాను" అన్నాడు.

అప్పుడు చూశాను గోడకి వాల్చిఉన్న సైకిలుని. సీటు ఉండాల్సినచోట మ్యాన్ పేపర్లు చుట్టి దానికి గావంచా ఒకటి చుట్టాడు. నా సీటు ఝూర్సుగూడా నుంచి రావాలిగాని. అతని సీటు ఇంట్లోనే తయారయినట్టుంది. వెనక్కి తిరిగి చూడకుండా సైకిలెక్కేశాడు.

మా ఆవిడ ప్రమోషన్ వచ్చినప్పటికంటే పరమానందంగా వుంది. "ఈ వూళ్ళో దేవుడులాంటి మనిషి దొరికాడు. ఎంత కలుపుగోరు మనిషి. ఎంత మంచివాడు!" అని మురిసిపోయింది.

తిరుమూర్తిని అడిగాను అసలు ఈ బాబాయి ఎవరని? "ఏం? కలిశాడా, అయితే నీ కష్టాలన్నీ తీరినట్టే." అన్నాడు. అతను అందరికీ బాబాయి అసలు పేరు రంగనాయకులు. నేనీ వూరొచ్చిన సంవత్సరానికి తెలిసింది. ఊరు ఏలూరు. ఇక్కడి కొచ్చే వాళ్ళంతా బదిలీల మీద వచ్చిపోయేవాళ్ళే కనుక రంగనాయకులు ఈ వూరెప్పుడు వచ్చాడో ఎవరికీ తెలీదు. హిందీ, బెంగాలీ, ఒరియా అనర్గళంగా మాట్లాడుతాడు. అసలు నన్నడిగితే ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ప్రవాసాంధ్రుల సంక్షేమానికి వూరూరా యిలాంటి పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌ని ఉంచాలంటాను" అన్నాడు. నేను నవ్వుకున్నాను.

మర్నాడు అతను చెప్పినట్టే సరిగ్గా మూడు గంటలకి ఆఫీసుకి వచ్చేశాడు బాబాయి. అతణ్ణి చూడగానే తెలుగు ఉద్యోగులంతా అతన్ని చుట్టు ముట్టేశారు. ఆఫీసు వరాండాలో ఒక స్టూలులాక్కుని కూర్చున్నాడు బాబాయి. దుకాణాల్లో ఇచ్చే రసీదులన్నీ ఒక పుస్తకంగా కుట్టాడు, దాన్ని సంచీలోంచి తీసి పెన్ను పట్టుకు కూర్చున్నాడు. అతన్ని చూడగానే అందరికీ తలో పనీ గుర్తుకొచ్చినట్టుంది గావును.

"బాబాయ్! అబ్బాయికి స్కూలుకి తీసుకెళ్ళే కాన్వాసు సంచీ కావాలంటున్నాడు."


"మా ఆవిడ మంచి నక్క దోసకాయలు తీసుకురమ్మంటోంది బాబాయ్,"

"మాదీఫల రసాయనం చిన్న సీసా తీసుకురమ్మని చెప్పమన్నాడు మామయ్య."

యిలా వరసగా పనులు అప్పగించారు.

వరాలిచ్చే దేవుడిలాగ ఏ మాత్రం అభ్యంతరాలు చెప్పకుండా చిరునవ్వుతో రాసుకుపోతున్నాడు.

తిరుమూర్తివేపు తిరిగి "మీ ఆవిడ మొన్న వెంకటగిరి చీర కావాలంది. మన వాడికే ఒకడికి ఉత్తరం రాశాను- పండక్కి



బాబాయ్ తెప్పిస్తాడని చెప్పు" అన్నాడు.

తిరుమూర్తి ముఖం చేటంతయింది.– "థాంక్స్ బాబాయ్! నా కాపరాన్ని నిలబెట్టావు" అన్నాడు.

కేవలం వాళ్ల కోరే పనులేకావు. వాళ్ళ అవసరాల్ని, యిష్టాల్ని కనిపెట్టి పనులు తనమీద తనే వేసుకొంటాడు బాబాయ్–

నా వివరాలన్నీ కాగితంమీద రాసిచ్చాను "సాయంకాలం మన షాపు దగ్గరికి వచ్చెసెయ్ బాబాయ్. పాలకార్డు రెడీగా వుంటుంది" అని లేచాడు బాబాయ్.

"షాపా! అదెక్కడ?" అన్నాను.

మా వాళ్ళంతా నవ్వేశారు, "బాబాయ్ షాపెక్కడని బాబాయిని కాదయ్యా. రోడ్డుమీద నిలబడి గట్టిగా అను- నీ పక్కనున్న మనిషే దారి చూపిస్తాడు" అన్నారు.

నా బుజం తట్టి "మరేం గాభరాపడకు బాబాయ్. మన పరపతి ఈ ఊరి శ్మశానం దాకే. కూరల మార్కెట్టు దగ్గరికి వచ్చి సైకిళ్ళన్నీ ఎటువేపెళ్తున్నాయో గమనించు, అవన్నీ నా దుకాణానికే వస్తాయి" అన్నాడు.

నేనాశ్చర్యపోయాను. సైకిలు దుకాణం నడిపే మనిషికి కాస్తయినా సంపాదన ఉండాలి. బాబాయి చూస్తే కనీసం సైకిలు షాపులో మెకానిక్‌లాగయినా కనిపించడం లేదు.




సాయంకాలం సైకిలు షాపుకి వెళ్ళినపుడు అసలు విషయం అర్థమయింది. ఒక సందు మలుపులో మిగిలిపోయిన - ఎవరికీపనికిరాని జాగాలో అతని సైకిలు షాపు వెలిసింది. అతనికింద పన్నెండేళ్ళ కుర్రాడు అసిస్టెంటు. చిన్న దుకాణం - ఆదాయం పెద్ద ఉన్నట్టు లేదుగాని అందరికీ ఆ షాపుతో అవసరం వున్నట్టు కనిపించింది. ఆ బజారుకొచ్చే ప్రతీ సైకిలూ అక్కడే ఆగుతోంది. "ఏమయినా అద్దె వసూలు చేస్తారా?" అన్నాను - అక్కడ బల్లమీద కూర్చుని!

నవ్వి "అద్దా! వాళ్ళిక్కడికి వచ్చి పోవడమే అద్దె - యిక్కడ నాపని నేను చూసుకొంటాను – వాళ్ళ సైకిళ్ళు యిక్కడ వదేసిపోతారు; ఈ మాత్రం సాయానికి డబ్బు కట్టాలా?" అన్నాడు. అక్కడికొచ్చేవాళ్ళకి ఉపకారం బాబాయి ఆ సౌకర్యం చేశాడు. వాళ్ళు అది అవకాశం చేసుకుంటున్నారు అంతే. బాబాయి అంటే తెలియని వాళ్ళు ఆయన్ని పలకరించకుండానే అదేదో తమ హక్కులాగ అక్కడ సైకిళ్ళు ఆపుకుని వెళ్ళడం గమనించాను.

ఆ మాటే అడిగాను. "తెలిసిన వాళ్ళకి సహాయం చేస్తే అర్థముంది. తెలియని వాళ్ళకి ఎందుకు?" అన్నాడు.

బాబాయి స్థితప్రజ్ఞుడిలాగ చిరునవ్వు నవ్వి తెలుసుకోవడానికి కొంత టైం పడుతుంది అన్నాడు. నా పాలకార్డుతీసి యిస్తూ "ఇదిగో కార్డు- ఉదయం అర లీటరు- సాయంకాలం అర లీటరు - అమ్మాయికి ఎక్కువ ఇబ్బంది వుండదు. మన ఇంటి పక్కనే బూత్. పాలు తెచ్చుకోవడం కష్టమయితే నాకు చెప్పు. ఈ భోలాగాడిని పంపిస్తాను. వెధవకి మాటలు రావు కాని చాకు" అన్నాడు. అప్పుడు ఆ కుర్రాడిని చూశాను - వాడు మూగ అని అప్పటికి అర్థమయింది. "మనకి ఈ షాపుకి రావడానికే వ్యవధి చాలదు; వీడే షాపు నడిపేస్తాడు. అప్పుడప్పుడు వచ్చి వీడిమీద కర్రపెత్తనం చేస్తుంటాను. మంచి 'మలాయ్ చా' తాగుతావా బాబాయ్" అన్నాడు. ప్రశ్నకు సమాధానం చెప్పే వరకు ఆగలేదు. భోలాని పిలిచి "చా" పురమాయించాడు.

"మీరుండే దెక్కడ?" అన్నాను.

నవ్వాడు. ఎక్కడేమిటి బాబాయ్? ఎవరెప్పుడు నన్ను తలుచుకుంటే అక్కడ- ఇరవై రోజుల్నించీ మన మైలేజ్‌క్లర్క్ విఠలరావుగారి బావమరిది ఆసుపత్రిలో ఉన్నాడు కాన్సర్ - అక్కడున్నాను- నాలుగు రోజులక్రిందటే ఆయన నన్ను రిలీజ్ చేశాడు."

"బాగుపడ్డాడా!"

'అబ్బే-చచ్చిపోయాడు."

"అంతకు క్రితం?"

"గోపీనాథంగారని- యిక్కడ మోటారు కంపెనీలో గుమాస్తా. ఆయనకి అనుకోకుండా పాట్నా బదిలీ అయిపోయింది. పెళ్ళాం రోగిష్టి మనిషి- నలుగురు పిల్లలు. పనులన్నీ పూర్తి చేసుకుని

## భక్తి

రామారావు ఉదయమే లేచి తలకి స్నానం చేసి దేవుడికి దణ్ణం పెట్టుకున్నాడు.

"వెంకటేశ్వరస్వామీ, తండ్రీ. ఈ సంవత్సరం పరీక్ష పాసయ్యేలా చెయ్యి తండ్రీ. నీ కొండకి వచ్చి నా తల నీలాలిచ్చుకుంటాను ప్రభూ" అని ప్రార్థించాడు రామారావు.

ఇంతలో అతని స్నేహితుడు గోపాలం వచ్చాడు న్యూస్ పేపరు పట్టుకుని.

"రిజల్ట్సు కానీ వచ్చాయా" ఆత్రుతగా అడిగాడు రామారావు.

"సెకండియర్ రిజల్ట్సు వచ్చాయి. నీది ఇంగ్లీషు వుండిపోయింది కదూ. నీ నెంబరు చెప్పు" అన్నాడు గోపాలం.

రామారావు నెంబరు చెప్పాడు. గోపాలం రామారావు నెంబరు కోసం కళ్ళింతింత చేసుకుని చూస్తున్నాడు.

"పాసయ్యానా?"

"అనవసరంగా పేపరు పట్టుకుని వచ్చాన్రా" అన్నాడు గోపాలం విచారంగా.

రామారావు ముఖం చిన్నబోయింది.

"పోయిందన్నమాట. ఇంక చదవన్రా గోపాలం. ఈ సంవత్సరం యింగ్లీషు పుస్తకాలు కూడా మారిపోతున్నాయి. మళ్ళీ ఆ కొత్త పుస్తకాలు చదవాలంటే ఎంత కష్టం."

"అంత నిరాశపడిపోతే ఎలాగరా. మళ్ళీ కష్టపడి చదివితే నువ్వే పాసవుతావు."

"అబ్బె, లాభంలేదురా. దేవుడు లేడని నువ్వు చెబుతుంటావు చూడు. ఆ మాట నిజంరా. రేపటి నుంచి దేవుణ్ణి పూజించను గాక పూజించను."

తర్వాత రెండు శనివారాలు రామారావు చెయ్యలేదు. కనిపించిన వాళ్ళందరికీ దేవుడు లేడని చెప్పాడు. దేవుడిని దూషిస్తూ గడిపాడు. ఇంకో నాలుగు రోజులకు కాలేజికి మార్కుల లిస్టు లొచ్చినట్టు తెలిసింది, రామారావు నీరసంగా కాలేజికి వెళ్ళాడు. మార్కుల లిస్టులో సరిగ్గా పాసు మార్కులతో పాసయ్యాడు. ఆనందంగా యింటికి వచ్చి, ఆ రాత్రికే ప్రయాణమయ్యాడు తిరుపతికి - తల నీలాలు యిచ్చేందుకు.

**—కె. వి. యస్ వర్మ**

అక్కడికి పోయి పడుకునేవాడిని ఎక్కడా ఏ పనీ లేనప్పుడు- ఇదిగో- ఈ బిల్డింగ్ నా నివాసం.


అతని జీవితం వింతగా తోచింది నాకు. "మరి మీ భార్యా పిల్లలూ-" ఫక్కున నవ్వాడు. "మనకి తిరుబాటు ఉండదని పిల్లల్నివ్వడం మానేశాడు దేవుడు. భార్యనా? తీసుకొస్తాను- కాస మనం ఇక్కడ బాగా నిలదొక్కుకుని నాలుగు పైసలు సంపాదించుకున్నాక. చాలా దూరంలో వుంది" అన్నాడు-

నాకెందుకనో బాబాయ్ మంచితనం కేవలం స్వభావంలాగ కనిపించదు. అదొక ఉద్యమంలాగ కనిపించింది, ఏదో పెద్ద పోరాటాన్ని నిష్ఠతో సాగిస్తున్న వీరుడిలాగ కనిపించాడాయన.

నేను బిలాస్‌పూర్‌లో ఉన్న నాలుగేళ్ళు నాకు తలలో నాలికలాగ వున్నాడు. మా ఆవిడకయితే అతను సొంత తల్లిదండ్రుల కన్నా ఎక్కువయిపోయాడు. మళ్ళీ బదిలీ అయ్యే రోజులు దగ్గరకొస్తున్నాయంటే బాబాయి నెలా వదిలిపోవాలా అన్న బెంగపట్టుకుంది. అతని మంచితనం ఆ వూరి ప్రజా జీవితంలో "వైరస్" లాంటిది. దాన్నెవరూ తప్పించుకోలేరు. జీవితంలో ప్రతిచోటా అలాంటి వ్యక్తులు దొరకరు బదిలీ ఆలోచన వస్తేనే గుండె గొంతులో కదిలేది.

కాని ఆ సమస్యని సుళువుగానే పరిష్కారం చేశాడు బాబాయి. ఒక వేసవి కాలం సాయంత్రం గోపీనాథంగారి పిల్లలకి గాలి పటాలు కొనితెచ్చి రెండో అంతస్థుమీదకి వెళ్ళి వాళ్ళతోపాటు ఎగరేస్తున్నాడు. రెండో అంతస్థు అప్పుడే కొత్తగా కడుతున్నారు. పిల్లలు గాలి పటాలు చూస్తూ గెంతుతున్నారు. ఎగరేస్తూ ఎగరేస్తూ పిట్టగోడ చివరికి నడిచి మేడమీంచి పడిపోయాడు, నడుం విరిగిపోయింది.

బాబాయిని ఆసుపత్రిలో చేర్చారని తెలిసి దిగ్భ్రాంతుడనయాను. వెంటనే ఆసుపత్రికి పరిగెత్తాను. మా ఆవిడయితే ఆ విషయం వినగానే భోరుమంది. మంచం మీద నిశ్చలంగా తపస్సుకి సిద్ధపడుతున్న ఋషిలాగ పడుకొన్నాడు. మెడ కదలకూడదు. వొంటిచుట్టూ పెద్ద ప్లాసరు. నన్ను చూసి చిరునవ్వు నవ్వాడు. "రా



**'తెలుగువాడి ఆవేశం'**

ఫొటో : గుడివాడ అప్పలనాయుడు.
విశాఖపట్నం_2

బాబాయి. నీ కోసమే ఎదురుచూస్తున్నాను. అన్నాడు బలహీనంగా.

అతని చూసే కళ్ళనీళ్ళు వచ్చాయి నాకు. "ఏమన్నారు డాకర్లు?" అన్నాను మంచం పక్కన కూర్చుంటూ.

"మరేం ఫరవాలేదన్నారు. యింకా ఎన్ని రోజులు బతుకుతానో చెప్పడానికి మొహమాట పడుతున్నారు." అన్నాడు నవ్వుతూ.

"ఛ ఛ! మీ లాంటి మంచివాళ్ళు పది కాలాలపాటు బతికాలి, తప్పక నయమవుతుంది." అన్నాను.

"నా బాధ అదికాదు. యింకా ఎక్కువ మందికి శ్రమయివ్వకుండా త్వరగా పోవాలని" అన్నాడు ఎటో చూస్తూ.

హఠాత్తుగా - అతని భార్య గుర్తుకొచ్చింది. "అన్నట్టు కనీసం ఈ సమయంలోనయినా మీ భార్య రావడం మంచిది కదా- చేదోడుగా వుంటుంది. అడ్రసు యివ్వండి. టెలిగ్రాం యిస్తాను. రెండ్రోజుల్లో వచ్చేస్తారు" అన్నాను.

"వసుంది. కాని ఎవడాకి చాలా దూరం. చెల్లిగ్రాం అందుతుందో లేదో" అన్నాడు.

"అటం?"

నా వేపు తిరిగి "నా రహస్యం ఎప్పుడో ఒకప్పుడు ఎవరికో ఒకరికి చెప్పాలి. మా ఆవిడ చచ్చిపోయింది. చచ్చిపోయి యిరవై ఏళ్ళయింది" అన్నాడు.

నేను దిమ్మెరపోయాను- "అయితే యింతికాలం-'

"ఇంకొకరి జాలితో బతకకూడదను కున్నాను. నా కష్టం నాకే ప్రత్యేకం. ధైర్యంగా, రహస్యంగా అనుభవించాను" అన్నాడు.

ఈలోగా ఇదరు లోపలికి వచ్చారు. వాళ్ళని నే నెప్పుడూ చూడలేదు ఇదరూ ఉత్తర హిందూదేశం మనుషులే ఒకాయ నకి బాబాయిని చూడగానే కళ్ళ నీళ్ళు తిర గడం గమనించాను. పక్కనే కూర్చుని ఎంతోసేపు మాట్లాడారు. చిరునవ్వుతో వాళ్ళ ప్రశ్నలకి సమాధానాలిస్తూ వాళ్ళ పనులేవో ఎలా చెయ్యాలో చెప్తున్నాడు. "ఈయన మోటారు సైకిలు టైరు మన షాపులో వుండిపోయింది బాబాయ్ దయ చేసి ఆయనకి అందచెయ్యి" అన్నాడు- నా వేపు తిరిగి.

మంచంమీద పడుకొని కూడా తన బాధ గురించికాక అతని మోటారు సైకిలుటైరు గురించి ఆలోచించే అతన్ని చూసి గుండె ద్రవించిపోయింది.

వెళ్తూ వాళ్ళిదరిలో ఒకాయన ఆపిలు పండు తీసి రెండు చేతులో వినయంగా బాబాయి చేతిలో పెట్టాడు ఇద్దరూ పేద వాళ్ళలాగే వున్నారు పండు అక్కడి క్కడా కళ్ళు చూపింది కాని ఆ పండు చూసుకుని పొంగిపోయాడు బాబాయి వాళ్ళు వెళ్ళిన తర్వాత కూడా నేను చూస్తూ కూర్చున్నాను.

ఎంతోసేపటికి నా వేపు తిరిగి-'క్షమా జత ఎంత విలువయినది బాబాయ్'అన్నాడు "ఇందాక మా ఆవిడ గురించి అడిగావు, కదూ? — మా లలిత. ఇరవై ఏళ్ళ కిందట "ఈ ఊళ్లోనే పోయింది. నే నిక్కడికొచ్చిన కొత్త ఇక్కడెవరూ నాకు తెలీదు. భాష తెలీదు-తెలుగువాళ్ళున్నా ఒకరి కొకరి పొందికలేదు. పలకరించే నాథుడులేడు. మా ఆవిడకి నెలలునిండి మశూచిపోసింది. పేదరికం భయంకర మనుకొంటాం కాని

# దీపపాణి

వెలుగు భరించంపలేని దుర్వికటనేత్ర
రోగి యెవ్వాడు వైద్యుని రుచులు చిందు
దీపమును కాలదన్నెనో_తీవరించె
తరతరంబుల నాడె యుద్ధతి తమస్సు.

నశించిపోయిన దీపంబు దాసుచేసి
వత్తిని సవరించి స్నేహంబు ధారపోసి
మరల వెలింప నెంచిన మధురమతిని
ఏకటి విధించె పలుమారు "సిలువ శిక్ష!"

ఎవ్వరే దీనబాంధవి: దివ్వె దాల్చి
పాణి తలమున_చీకటి బాటసారి
సొంపులకు దారి చూపించు! క్రూరకుటిల
తామసి కరాళ మరణంబు తథ్యమౌనె!

— [illegible]

సానుభూ... సహాయం దొరక్కపోవడ మంత భయంకరమయిన బాధ మరొకటి లేదు. పేదవాడికి రొట్టె ఓదార్చగలిగితే ఆకలిని కూడా మరిపించవచ్చునని నా నమ్మకం ఒక్క మాటలో చెప్పాలంటే ఈ వూళ్ళో నా అనే వాళ్ళులేక- మా ఆవిడ. నా చేతులో చచ్చిపోయింది. శవాన్ని తగలెట్టడానికి మనుషుల్ని బతిమాలుకున్నాను."

ఆగి మంచినీళ్ళు కావాలన్నాడు. యిచ్చాను.

"నేను నష్టపోయిందేమిటో నాకు తెలుసు. సానుభూ-. పక్కవాడి గురించి ఆలోచించని సమాజంమీద తిరగబడాలను కున్నాను ఇరవై ఏళ్ళు ఆ పని చేశాను. సహాయం కావాలనుకొన్న వాడికల్లా సహాయం చేశాను ఫలితం యివాళ మంచ మెక్కితే పక్కనే కూర్చునే ఒక మిత్రుడిని సానుభూతితో చేతికి అందిన ఈ ఆపిలు పండునీ సంపాదించుకున్నాను. ముగురు వ్యక్తుల దృక్పథంలో మార్పు ఇరవై ఏళ్ళ శ్రమపడాలి వచింది. ఓహ్! ఈ ఆపిల్ పండు ఎంత విలువయినదో తెలుసా బాబాయ్! నేను దీనికోసమే యన్నాళ్ళు బతికాను."

మరి రెండు రోజుల తర్వాత బాబాయి చచ్చి పోయాడు. ★

